# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

శనివారం, మార్చి 16, 2013

13 వ శా. స. XII సమావేశం, వాల్యూం -- I నంబరు -- 3

శక సంవత్సరం – 1934, ఫాల్గుణం –25

**SATURDAY, THE 16th MARCH, 2013**

**13 L.A. XII SESSION, VOL— I No. - 3**

**25 - Phalgun, 1934 - S.E.**

#


శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీ ఎస్. రామ నరసింహం<br>శ్రీమతి టి. సత్యవేద కుమారి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ బి.ప్రభాకర్ రావు |

-------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

( 13వ శాసన సభ )

(12వ సమావేశం : మూడవ రోజు)

శనివారం, మార్చి 16, 2013

సభ ఉ. గం.9.03 లకు ప్రారంభమైనది

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

----------

# విషయ సూచిక

**1.** **సభా కార్యక్రమం**

**వాయిదా తీర్మానాల అనుమతించుట గురించి**

2. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

3. ప్రభుత్వ బిల్లు

2013, శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

4. సభా కార్యక్రమం

-----

ఉ.9.00

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## శనివారం, మార్చి 16, 2013

***

# సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానాల అనుమతించుట గురించి

SRI P. ASHOK GAJAPATHI RAJU: Good morning, Sir.

MR. SPEAKER: Very good morning.

(At that juncture the Hon'ble Members of TRS rushed towards the Podium of the Hon'ble Speaker and began raising slogans.)

MR. SPEAKER: Yes. Please go back to your seats. I am in receipt of notices of adjournment motions.

1. The Adjournment Motion given notice of by Sri E. Dayakar Rao regarding the problems in Command Area due to construction of Babli and other projects illegally in Maharastra is disallowed.

2. The Adjournment Motion given notice of by Sri E. Rajender regarding the need to adopt resolution for formation of the State of Telangana is disallowed.

3. The Adjournment Motion given notice of by Smt. M. Sucharitha regarding the need for payment of compensation to ryots due to untimely rains is disallowed.

4. The Adjournment Motion given notice of by Sri G. Mallesh and others regarding scarcity of water for irrigation and drinking water purposes is disallowed.

5. The Adjournment Motion given notice of by Sri E. Lakshminarayana regarding the need to formulate Sub Plan for B.Cs is also disallowed.

6. The Adjournment Motion given notice of by Sri J. Ranga Reddy regarding the need for payment of compensation to ryots of fruit gardens in Nalgonda district is disallowed.

All the Adjournment Motions are disallowed. I request the Members to please co-operate. Let us go on with the business of the House.

శ్రీ టి. హరీష్‌రావు (సిద్ధిపేట) : అధ్యక్షా, రాత్రి 2 గంటల వరకూ అయింది. పొద్దున్నే ఆశ కొద్దీ వచ్చాము. రెజల్యూషన్ మూవ్ చేస్తారని అనుకున్నాము. మాకు అవకాశం ఇవ్వండి. తెలంగాణా అమర వీరుల కొరకు ఒక సంతాప తీర్మానం పెట్టండి. మా అడ్జర్న్‌మెంట్ మోషన్ అలా చేయండి.

MR. SPEAKER: You have agreed. సభ నడపడానికి సహకరిస్తామని గౌరవసభ్యులందరూ చెప్పారు. Yes. I appreciate you for that. Thank you very much. దయచేసి కూర్చోండి. ఈ రోజు అయినా సమయం వృధా చేసుకోకుండా ఉపయోగించుకుందాము. Please go back to your seats.

( పోడియం వద్ద ఉన్న టిఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులు పట్టుకొని ' జై తెలంగాణా ' నినాదాలు చేయసాగారు )

MR. SPEAKER: I appeal to the Members to please co-operate.

( పోడియం వద్ద ఉన్న టిఆర్ఎస్ సభ్యుల నుండి నినాదాలు )

MR. SPEAKER: Minister for Social Welfare. Q. No. 5829.

(అంతరాయం)

MR. SPEAKER: Please go back to your seats.

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, ఏ ప్రశ్నకు సమాధానం........

( తెలుగు దేశం పార్టీ సభ్యులు శ్రీ ఇ. దయాకరరావు పోడియం వద్దకు చేరుకొని బాబ్లీ ప్రాజెక్ట్‌ని చర్చకు చేపట్టవలసిందిగా కోరారు )

MR. SPEAKER: Please go back to your seats.

( ' తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకై సభలో వెంటనే తీర్మానం చేయాలి ' అంటూ పోడియం వద్ద ఉన్న టిఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేయసాగారు )

MR. SPEAKER: Please go back to your seats. Please go back to your seats.

( అంతరాయం )

MR. SPEAKER: Please go back to your seats. ముఖ్యమంత్రి గారు నిన్న సభలో హామీ ఇచ్చారు. బాబ్లీ విషయంలో చెబుతామన్నారు.

ఉ.9.10

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : దయచేసి సహకరించండి. Please go back to your seats.

(తెలంగాణాపై తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలి. జై తెలంగాణా, జై,జై తెలంగాణా అంటూ కొంత మంది తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు నినాదాలు చేశారు )

MR. SPEAKER: The House is adjourned to 10.00 A.M.

(The House then adjourned at 9.10 A.M to meet again at 10.00 AM)

ఉ.10.00

**( విరామానంతరం సభ ఉదయం 10.06 గంటలకు మరల సమావేశమైనది.)**
**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)**

శ్రీమతి బి.శోభా నాగిరెడ్డి( మైకు లేకుండా): అధ్యక్షా, ఆరు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి సార్.

MR. SPEAKER: I have already mentioned that all the Adjourn Motions are disallowed.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు మరియు తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు ప్లకార్డులు చేతపట్టి స్పీకర్ పోడియం వద్దకు చేరుకున్నారు. తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు "జై తెలంగాణా " అంటూ గట్టిగా నినాదాలు చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యులు బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోవాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించారు)

బాబ్లీ ప్రాజెక్టు ఇస్యూ పైన ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేస్తామని, మిమ్మల్నందరినీ ఆహ్వానిస్తామని నిన్న ముఖ్యమంత్రి గారు చెప్పారు కదా? ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్.......

All the Questions are postponed. All the Papers are deemed to have been laid.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1. <u>51st Annual Administration Report of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2010-2011</u>

"A copy of the 51st Annual Administration Report of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2010-2011, as required under Section 35(2) of the Road Transport Corporations Act, 1950".

2. <u>The Annual Accounts and the Audit Report thereon of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2010-2011</u>

"A copy of the Annual Accounts and the Audit Report thereon of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2010-2011, as required under Section 33(4) of the Road Transport Corporations Act, 1950".

3. <u>The Twenty Ninth Annual Report of the Andhra Pradesh Handicrafts Development Corporation Limited for the year 2009-10</u>,

"A copy of the Twenty Ninth Annual Report of the Andhra Pradesh Handicrafts Development Corporation Limited for the year 2009-10, as required under Section 619-A(3) of the Companies Act, 1956".

ఫైనాన్స్ మినిస్టర్ గారూ, బాబ్లీ ప్రాజెక్టు ఇస్యూ మీద నిన్న ముఖ్యమంత్రి గారిచ్చిన అస్యూరెన్స్ గురించి మీరు వారికి మరొకసారి స్పష్టంగా చెప్పండి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (ఆర్థిక శాఖా మంత్రి): అధ్యక్షా, నిన్న సభలో చర్చ జరిగే సమయంలో సభ్యుల యొక్క ఆందోళనను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు స్వయంగా ఆల్‌పార్టీ మీటింగ్ కన్‌వీన్ చేస్తామని సభలో చెప్పడం జరిగింది. నిన్న రాత్రి గం .2.00ల వరకు అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగిన తరువాత సభ అడ్జర్న్ అవడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఇప్పుడే శాసనసభకు కూడా రావడం జరిగింది. ఆ సమావేశ తేదిని ఖరారు చేసి ముఖ్యమంత్రిగారితో చర్చించి ఆ నిర్ణయాన్ని అన్ని పార్టీల నాయకులకు తెలియచేయడం జరుగుతుంది.

(అంతరాయం)

MR.SPEAKER: Leave it at that

## ప్రభుత్వ బిల్లు

## 2013, శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు

**(ప్రతిపాదించబడినది)**

MINISTER FOR SOCIAL WELFARE (SRI PITHANAI SATYANARRAYANA) (ON BEHALF OF THE MINISTER FOR MEDICAL EDUCATION) Sir, I beg to move:

“That leave be granted to introduce Sri Venkateswara Institute of Medical Sciences University (Amendment) Bill, 2013”.

MR. SPEAKER: Motion moved. The question is:

“That leave be granted to introduce Sri Venkateswara Institute of Medical Sciences University (Amendment) Bill, 2013”.

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## సభా కార్యక్రమం

(ఈ దశలో పోడియం వద్దనున్న టిఆర్ఎస్ సభ్యులు జై తెలంగాణా, జై తెలంగాణా అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

MR. SPEAKER: Please go back to your seats.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు స్వయంగా నిన్న వారి స్పీచ్‌లో బాబ్లీ ప్రాజెక్ట్‌పై ఆల్ పార్టీ మీటింగ్‌కు పిలుస్తామన్నారు. దానిలో అన్ని పార్టీల నాయకులు ఇచ్చే సలహాలు, సూచనలు తీసుకొని అవసరమైన మేరకు దానికి కావలసిన కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. రాత్రి చాలా ఆలస్యమైనందువల్ల ముఖ్యమంత్రిగారు ఇప్పుడే సభకు వచ్చారు. వారి ప్రోగ్రామ్ షెడ్యూల్ చూసుకొని

శాసనసభ ముగిసేలోగా  మీటింగ్ ఎప్పుడు పెడతామనేది చెప్పడం జరుగుతుంది, ఆ విధంగా సమయం కేటాయించడం జరుగుతుంది.

(అప్పటికే పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు తమ తమ సీట్లకు వెళ్లి కూర్చున్నారు.)

MR.SPEAKER: I request the Members to please go back to their seats.

(అప్పటికే పోడియం వద్దనున్న టిఆర్ఎస్ సభ్యులు  అసెంబ్లీలో తెలంగాణా తీర్మానం ప్రవేశపెట్టాలి,  తెలంగాణా అమర వీరులకు జోహార్ జోహార్, జై తెలంగాణా, జై తెలంగాణా అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

MR.SPEAKER: The House is adjourned for half-an-hour.

**(The House then adjourned at 10.17. a.m.)**

ఉ.11.00

**(THE HOUSE RE-ASSEMBLED AT 11.02 AM WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)**

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి "జై తెలంగాణా, జై జై తెలంగాణా", "అసెంబ్లీలో తెలంగాణా పై తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి " అంటూ నినాదాలు చేశారు)

మిస్టర్ స్పీకర్ : దయచేసి సభాసమయాన్ని వృధా చేయకండి. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై చర్చించాలి. చర్చలో పాల్గొనండి. I request the Members to please go back.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు): అధ్యక్షా, ప్రజా సమస్యలపై చర్చించాలి. రాష్ట్రంలో విద్యుత్ కోత ఉంది.

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి (పోడియం వద్ద ఉండి) (ఎల్లారెడ్డి) : తెలంగాణా అంశం కూడా ప్రజా సమస్యే సార్.

మిస్టర్ స్పీకర్ : దయచేసి సహకరించండి. మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(అంతరాయం)

Please go back to your seats. I am appealing to all the Members, దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(పోడియం వద్దనున్న టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు "జై తెలంగాణా, జై జై తెలంగాణా", "అసెంబ్లీలో తెలంగాణా పై తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి అంటూ నినాదాలు చేశారు)

Please go back to your seats. దయచేసి సహకరించండి. I am appealing to all the Members, దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. మీరు చర్చలో పాల్గొనండి. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించాలి.

(Interruptions)

దయచేసి సహకరించండి. Please go back to your seats.

(Continued interruptions )

The House is adjourned to meet again on Monday at 9.00 AM

(The House then adjourned at 11.07 AM to meet again at 9.00 AM on Monday, the 18th March, 2013)